ప్రశాంతంగా నీట్ పరీక్ష

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : వైద్య విద్య కోర్సులు ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష జిల్లాలో ఐదు కేంద్రాల్లో ఆదివారం ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం 2 నుంచి 5.30 గంటల వరకు ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు పరీక్షా కేంద్రంలోనికి విద్యార్థులను అనుమతించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల కేంద్రంలో 720కు 707 మంది హాజరయ్యారు. అలాగే కేంద్రీయ విద్యాలయం (శ్రీకాకుళం) కేంద్రంలో 275 కు 265 మంది మునసుబపేటలోని గాయత్రీ విద్యా సంస్థల్లోని మూడు కేంద్రాల్లో 696మందికి 686 మంది పరీక్ష రాశారు.ఐదు కేంద్రాల్లో మొత్తం 1691కు 1653 మంది విద్యార్థులు హాజరై 97.75శాతం నమోదయ్యింది. ఈ పరీక్షలకు నీట్ కోఆర్డినేటర్ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ కేవీ శంకరయ్య వ్యవహరించారు.

పక్కాగా విద్యాకానుక కిట్ల పంపిణీ చేపట్టండి

విశాలాంధ్ర-జలుమూరు/సారవకోట: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఉప విద్యా శాఖాధికారి జి. పగడాలమ్మ సూచించారు. శనివారం సారవకోట మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్సీకి చేరిన పాఠ్య పుస్తకాలను, రాగిజావ పంపిణీకి అవసరమైన గ్లాసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రాలకు వచ్చిన కిట్లు వచ్చే నెల 5 నాటికి పాఠశాలలకు చేరాలన్నారు.

దేవాలయాల ప్రతిష్ఠకు ప్రముఖులు రాక

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం పలాసపురం పంచాయతీ లక్కవరం గ్రామంలో గల శ్రీగంగాలమ్మ, నింభాషిణి, భూలోకమాత గ్రామదేవతల ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పిరియా సాయిరాజ్, ఎంఎల్‌సి నర్తు రామారావు, సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, కంచిలి ఎంపీపీ పైలదేవదాసురెడ్డి, సోంపేట జెడ్పీటీసీ తడక యశోద, కంచిలి జెడ్పీటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ, స్థానిక సర్పంచ్ తడక జోగారావు తదితరులు హాజరయ్యారు. ఆలయ కమిటీవారు ప్రముఖులకు తగు ఏర్పాట్లు చేయడంతో అమ్మవార్ల దర్శనాలు చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు వైసీపీ నాయకులు లడ్డుకేశవపాత్రో, కొనపల సురేష్, పిరియా కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి

సి.హెచ్.సి చైర్మన్ డబ్బీరు భవాని

విశాలాంధ్ర -వలాన:ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో చేయాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్ అన్నారు. ఆదివారం ఆసుపత్రి ఆవరణలో నిర్మాణం జరుగుతున్న కారిడాల్‌లో సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేస్తున్న పనులు కలకాలం ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిటెండెంట్ మేఘన, కౌన్సిలర్ సోమేశ్వరరావులు ఉన్నారు.

7 నుంచి ఆదిలక్ష్మి అమ్మవారి సిరిమానోత్సవాలు

విశాలాంధ్ర -జలుమూరు: ఏడేళ్లకొకసారి నిర్వహించే సిరిమానోత్సవాలుకు జలుమూరు ముస్తాబవుతోంది. 300 ఏళ్ల కిందట వెలసిన ఆదిలక్ష్మి అమ్మవారి సిరిమానోత్సవం ఆదివారం నుంచి మంగళవారం వరకు నిర్వహిస్తున్నట్లు శనివారం ఉత్స కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం సిరిమాను బొట్టుపెట్టి గ్రామంలోకి తీసుకువచ్చి సోమవారం అమ్మవారి ఘటాల ఊరేగింపు, ముగ్రాటలతో చల్లదనం చేస్తామని తెలియజేశారు.

దర్గాగా రెస్టారెంటులో మద్యం అమ్మకాలు

- తహశీల్దార్ కార్యాలయానికి ఆనుకొనే మద్యం భాగోతం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-రణస్థలం : మండలకేంద్రం జాతీయరహదారికి ఆనుకొని ఉన్న ఆహా రెస్టారెంటులో దర్జాగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ స్థలం ఆర్‌టిసికి సంబందించిన ప్రభుత్వ స్థలం లీజుకు తీసుకొన్నారు. అయితే ఈ ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ నిబందనలకు కట్టుబడి వ్యాపారలావాదేవీలు చేసుకోవాలని అంగీకారం పత్రంలో తెలియపరిశారు. కాని ప్రభుత్వం లీజుకు తీసుకొన్న స్థలాల్లో మద్యం అమ్మకాలుకాని, మద్యం షాపులు కాని,చికెన్, మటన్ షాపులతో పాటు తదితర నిబంధనలు ఉన్నాయి. అలాగే మండల

తహశీల్దార్ కార్యాలయం ఈ రెస్టారెంటుకు ఆనుకొనిఉంది. అలాగే ప్రైవేటు చిన్నపిల్లల ఆసుపత్రి, ప్రభుత్వం బారుల వసతిగృహంతో పాటు చుట్టు పక్కల నివాసం ఉంటున్న ఇల్లు ఉన్నాయి. ఈమధ్యలో ఆహా రెస్టారెంటు ఏర్పాటు చేసి మద్యం దర్జాగా అమ్మకాలు జరగడంతో చుట్ట ప్రక్క ప్రజలు, విద్యారుల్ధు,రోగులు, రోజు తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లె ప్రజలు, అధికారులు నానా ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. ఇటు వంటి వాటిపై సంబందిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వివరణ : ఈ విషయంపై ఎక్సైజ్ సిఐ కిరణ్ మహేశ్వరిని విశాలాంధ్ర వివరణ కోరగా మద్యం అమ్మకాలకు ఆహా రెస్టారెంటుకు ఎటువంటి అనుమతులు (లైసెన్సు) లేదని ఇటువంటి వారిపై ఎవరైన ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకొంటామని వివరించారు.

ఇతర దేశాలతో మైత్రితోనే శాంతి, సాంస్కృతిని కాపాడుకుందాం

అల్లూరి సీతారామరాజు వర్థంతి, రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సభలో సనపల నర్సింహులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఇతర దేశాలతో మైత్రీని పెంపొందించుకుని సహాయ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని అప్పుడే ప్రపంచంలో శాంతి, సాంస్కృతులను కాపాడుకోగలం అని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపలనర్సింహులు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో జరిగిన ఇస్కఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు యం మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఇస్కఫ్ వ్యవస్థాపకులు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి, అలాగే అల్లూరి సీతారామరాజు వర్థంతులూ సందర్భంగా వారి చిత్రపటాలకు పువ్వుల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ సమాజ చైతన్యం కొరకు సభ్యులు పాటుపడాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర ఉద్యమ చరిత్ర ను నేటి తరానికి తెలియజేయాలని తెలిపారు. సంపదతో పాటు ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇస్కఫ్ కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు. జిల్లా ప్రధానకార్యదర్శి జి వి నాగాభూషణరావు మాట్లాడుతూ జూలై లేదా ఆగస్టు మాసలలో శ్రీకాకుళం లో ఇస్కఫ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సావాలు నిర్వహించాలని అందుకు అందరూ సహకరించాలని అన్నారు ఈకార్యక్రమంలో ఇస్కఫ్ వర్కింగ్ అధ్యక్షుడు ఎ రాజు, పోడుగు రాజు,

రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన మిట్టు పాత్రోకు సత్కారం

విశాలాంధ్ర-పాతపట్నం: పాతపట్నం లో అత్యధిక మార్కులతో పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన మిట్టు మహాపాత్రో రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంకు సాధించిన సందర్భంగా ప్రదీప్ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. పాతపట్నం చరిత్రలో ఉన్నతమైన ర్యాంకు సాధించి స్టేట్లో 5 ర్యాంకు కైవసం చేసుకున్న

విద్యార్థి మహా పాత్రో కు మండల వైయస్సార్ పార్టీ టీం మరియు ప్రదీప్ యువసేన సభ్యులు సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ప్రదీప్ మాట్లాడుతూ ఒక నిరుపేద బ్రాహ్మణ కుటుంబం లో పుట్టిన మిట్టు మహాపాతో తండ్రి పడుతున్న కష్టాన్ని కళ్ళారా చూసి కష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలని దృఢ సంకల్పంతో కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించినందుకు గర్వంగా ఉందని అన్నారు. పేదవాని చదువుకో ఆర్థిక భారం అడ్డు రాకూడదనే జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చారని ఈరోజు ఆ సత్ఫలితాలు చూస్తున్నామని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో అత్యధిక శాతం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినికి ర్యాంకులు రావడం ఇది ప్రభుత్వ పనితీరులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలోభాగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘ అధ్యక్షుడు గోరి శెట్టి వెంకటరమణ, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వర్ రావు, తూర్పు కాపు జిల్లా సంఘ నాయకులు టి సుధాకర్, వైసీపీ నాయకులు పద్ద నేతాజీ, మజ్జి వరదరాజు, మజ్జి తిరుపతిరావు, పెద్దింటి తిరుపతిరావు,పొంద్రంటి ధర్మారావు టీచర్, ఎస్ ఎన్ డి శివ,ధినెస్, దాసరి సోమేశ్ ,రవి, తమ్మిరెడ్డి వంశీ, పిన్నింటి పాల్గొన్న రావు, తో పాటు ప్రదీప్ యువసేన సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ 162వ జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ స్ఫూర్తి విశ్వజనీయమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ 162వ జయంతి సందర్భంగా శ్రీకాకుళంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతివనంలో విగ్రహదాత ఎస్. రవికుమార్ శ్రీదేవితో పాటు తిరుమల చైతన్య పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రపంచానికి విశ్వకవి అందించిన గీతాంజలి కావ్యం ఎంతో గొప్పది అన్నారు. భారత జాతీయ గీతం జనగణమన రచనలో దేశ ఔన్నత్యాన్ని ఠాగూర్ అద్భుతంగా కీర్తించారన్నారు. గీతాంజలి కావ్యం ద్వారా నోబెల్ బహుమతిని పొందిన భారతీయునిగా దేశ ఖ్యాతిని రవీంద్రుడు విశ్వవ్యాప్తం చేశారన్నారు. గాంధీ మందిరం తోపాటు స్వాతంత్ర సమర యోధుల స్మృతి వనం ప్రతి ఒక్క విద్యార్థి సందర్శించేలా దేశభక్తిని పెంపొందించుకునేలా తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని డిఈఓ తెలిపారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసిన క్రమంలో కమిటీ ప్రతినిధులు డీఈఓ కు మెమొంటోనిచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ మందిరం బృందం బరాటం లక్ష్మణరావు, జామి భీమ శంకర్, నటుకుల మోహన్, వావిలపల్లి జగన్నాథం నాయుడు, కొంక్యన వేణుగోపాల్ ,మహీబుల్లా ఖాన్, పందిరి అప్పారావు, గుత్తు చిన్నారావు, నక్క శంకరరావు, సత్తిబాబు, తర్లాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం జింకిభద్ర గ్రామంలోఇటీవల మరణించిన రంగోయి భీముడు కుటుంబానికి సోంపేట హైస్కూల్‌లో 1997-98లో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం ఆ కుటుంబానికి రూ. 20వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతుడు కుటుంబం నిరుపేద కావడంతో కుమార్తె పేరున రూ. 20వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి కుటుంబీకులకు బాండ్ అందజేశారు.

8 నుంచి జూన్ 11 వరకు వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-రణస్థలం:శాఖా గ్రంథాలయంలో ఈనెల 8వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరముల నిర్వహిస్తున్నామని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి పి. వరలక్ష్మీ కోరారు. స్థానిక శాఖ గ్రంథాలయములో ఆదివారం పుస్తక ప్రదర్శన నిర్వహించి విద్యార్థులతో వేసవి విజ్ఞాన శిబిరమునకు వస్తామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే రణస్థలం శాఖా గ్రంథాలయములో వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరాలకు తల్లిదండ్రులు వారి పిల్లలను పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వాకపల్లి గిరిజన మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటమే

ఉత్తరాంధ్ర మహిళా సంఘం పిలుపు

విశాలాంధ్ర-పలాస : వాకపల్లి గిరిజన మహిళలపై జరిగిన అత్యాచార ఘటనలో దోషులను శిక్షించి, బాధిత మహిళలకు న్యాయం చేసే వరకు మహిళ పోరాటాలు సాగుతునే ఉంటాయని ఉత్తరాంధ్ర మహిళాసంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో బొడ్డపాడు అమరుల భవనంలో సభ నిర్వహించారు. ఈ సభలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి పోతనపల్లి నాగమణి మాట్లాడుతూ బాధిత మహిళలు సంఘటన జరిగిన నాటి 2007 నుంచి అనుక్షణం పోరాడగా నేరం అంగీకరిస్తూనే నేరస్తులెవరో తెలియదనడం చట్టాన్ని అపహాస్యం చేయడం పోలీసు అధికారులకు, అధికార యంత్రాంగాన్ని పరిపాటేనని ఏద్దేవా చేశారు. పోరాటాల ద్వారానే చట్టాలను అమలు చేయించుకుని న్యాయం పొందే వరకు మహిళల పోరాటాలు కొనాగుతూనే ఉంటాయన్నారు. మహిళలకు అనేక చట్టాలున్నా అమలు కోసం పోరాడితే తప్పా న్యాయం జరగడం లేదన్నారు. వాకపల్లి ఘటనలో కేసు ఫిర్యాదు మొదలు తీర్పు వరకు బాధిత మహిళల పోరాటం చేసినప్పటికీ విచారణాధికారులు, పోలీసులు నిందితులెవరో తెలియదని, అన్ని రకాల సాక్ష్యాలను కనుమరుగు చేసి న్యాయాన్ని, చట్టాలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. విశ్రాంతి న్యాయమూర్తుల కమిటీ ద్వారా దోషులను గుర్తించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోతనపల్లి సుమ అరుణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు పత్తిరి దానేష్, కె.నీలకంఠం, లక్ష్మణ్, వీరాస్వామి, భీమారావులు పాల్గొన్నారు.

'వైద్య పరీక్షలు చేయించుకోవాలి'

విశాలాంధ్ర -జలుమూరు : బిపి మరియు షుగర్ పరీక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పరీక్షించుకోవాలని కరవంజ సచివాలయ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శ్రావణి సూచించారు. శనివారం జలుమూరు మండలం తాళ్లవలసలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలకు ఏఎన్సీ పరీక్షలు నిర్వహించారు. వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎం లక్ష్మీబాయి మరియు ఆశా కార్యకర్త ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

వేసవి శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలి

నౌపడా సర్పంచ్ పిలక బృందా రవికుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : విద్యార్థులు శాఖ గ్రంథలయాల్లో ఈనెల 8 నుంచి నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలని, నౌపడ సర్పంచ్ పిలక బృందారవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన వేసవి శిక్షణ శిబిరం వాల్‌పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలు సెలవులు అయినందున విద్యార్థులు విద్యనభ్యసించే క్రమంలో, నిరంతరం ఉపయోగకరమైన పుస్తకాలను చదువుతూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నౌపడా శాఖా గ్రంథాలయం అధికారిని బి. రూపావతి, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయములో, గ్రంథాలయ శాఖాధికారి, కే. కృష్ణారావు ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

తెప్పలకు సత్కారం

విశాలాంధ్ర -కాశీబుగ్గ : ప్రముఖ నటుడు, రచయిత లయన్ డాక్టర్ తెప్పల క్రిష్ణంమూర్తికి స్వర్ణనంది పురస్కారం అందుకున్న సందర్భంగా శనివారం రాత్రి శ్రీకాకుళం బాబూజీ కళా మందిరంలో జిల్లా రంగస్థల కళాకారుల సమైఖ్య సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యడ్ల గోపాలరావు, విశ్రాంత ఆర్.జె.డి పాత్రుని పాపారావు, రామలింగస్వామి, నరసింహమూర్తి, హరిసత్య నారాయణ, వెంకటరావు, రమణారావు, జ్యోతిలు పాల్గొన్నారు.

ఆరవ తరగతి ప్రవేశానికి ధరఖాస్తులు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట ఏపీమోడల్ స్కూల్‌లో 2023-24 సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశం కొరకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన విద్యార్థులకు జూన్ 11న సోంపేటలో గల ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశపరీక్ష నిర్వహించి అదే నెల 16న ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు ఏపీ మోడల్ స్కూల్‌ను సంప్రదించాలని కోరారు.

బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర -కవిటి : మండలంలోని సీమూరు గ్రామంకు చెందిన శివంగి గురుమూర్తి కొబ్బరి చెట్టు ఎక్కి కాయలు తీస్తూ జారిపడి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం, రాష్ట్ర యూత్ ఫోర్స్ గ్రూప్ సభ్యులు, స్థానిక సంఘ నాయకులు ఆ నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.మృతుడు శివంగి గురుమూర్తి కి భార్య లక్ష్మి,కుమారుడు గణేష్, ఏడు సంవత్సరాలు కుమార్తె కలరు. నిరుపేద కుటుంబ నేపథ్యం తెలుసుకున్న శ్రీకాకుళం జిల్లా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం,రాష్ట్ర యూత్ ఫోర్స్ గ్రూప్ సభ్యులు,స్థానిక సంఘ నాయకులు వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ ఆ చిన్నారులు విద్య కోసం గ్రామస్తులు 50 వేలు రూపాయలు, యూత్ ఫోర్స్ గ్రూప్ సభ్యులు జిల్లా గ్రూప్ సభ్యులు ఉమ్మడి గా 20 వేలు పిల్లలు జీవనోపాధికి చేయుటకు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నికుల క్షత్రియ ప్రధాన కార్యదర్శి పులకల శ్రీరాములు,గ్రూపు అధ్యక్షులు ఈ వెంకటస్వామి,మండల అధ్యక్షులు పి లక్ష్మణ రావు,కార్యదర్శి పాతిన వెంకట్రావు జిల్లా ఉపాధ్యక్షులు కే చంద్రశేఖర్,గ్రామ నాయుడు, యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో అటవీ నియమాలపై పోరు

అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు వంకల మాధవరావు

విశాలాంధ్ర -పలాస: మన్యం వీరుడు విప్లవ జ్యోతి, అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో 2022 అటవీ నియమాలపై పోరును కొనసాగిస్తామని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వంకల మాధవరావు అన్నారు. ఆదివారం అల్లూరి 99వ వర్ధంతి సందర్భంగా మెళియాపుట్టి మండలం సవరముకుందపురం గ్రామంలో అల్లూరికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమంలో దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో గొప్ప సాయుధ పోరాటం నడిచిందని గుర్తు చేశారు. దేశ విముక్తి కాంక్షించి అనాడు ఎందరో విప్లవ వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. నేడు అధికారంలో ఉన్న మోడి ప్రభుత్వం 2022 అటవీ నియమాల పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి గెంటివేతకు పాల్పడుతున్నారని అన్నారు. అడవుల్లో ఉన్న సహజ ఖనిజాలు దోపిడి కోసం ఆదివాసీల ఆటంకంగా బావించి వారిపై తప్పుడు కేసులు బనాయించి శత్రుదేశాలపైన యుద్ధం చేసినట్లు వారిపై పాలకులు దాడులు చేస్తున్నారని అన్నారు. అడవుల్లో ఆదివాసీలకు జీవించే హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బైరి శంకరరావు, గిరిజనులు పాల్గొన్నారు.

సంక్షేమం అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-మందస: అర్హులందరికీ పారదర్శకంగా కుల, మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమం అందించడమే ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మత్స్య, పశుసంవర్థక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం మందస సచివాలయం-2లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 208.90 లక్షల జెజెఎం నిధులతో నిర్మించిన ఇంటింటి కొళాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులను స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిను 2024 ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి అధిక మెజార్టీతో వైసీపీని గెలిపించి మళ్లీ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ, డిప్యూటీ తహశీల్దార్ కె.విజయలక్ష్మి, ఎంపిడిఓ వి.తిరుమలరావు, ఎంఇఓ ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

జిల్లా స్థాయి ర్యాంకర్ ఇందుకు సన్మానం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : క్రమశిక్షణతో విద్యను అభ్యసించి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో మూడో ర్యాంక్ (590/600) సాధించిన కొండప్ప ఇందుల మరింత ఉన్నత శిఖరాలకు చేరుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని మండల విద్యాశాఖాధికారి తులసీరావు, వంకులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డొక్కరి జనార్ధనలు ఆకాంక్షించారు. ఆదివారం పాఠశాల ఆవరణలో ఇందును గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో చదువుకుంటూ జిల్లాకు, మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థిని ఇందు అని అన్నారు. కార్యక్రమంలో బి.గీత, జోగి బాలక్రిష్ణ, సర్పంచ్ అప్పారావు, ఎంపిటిసి సురేఖ, ప్రధానోపాధ్యాయులు క్రిష్ణారావు, సిఆర్‌పి తాతారావు, ఆర్.పి శంకరరావు, శ్రీనివాసరావు, వల్లభరావు, జగన్నాథం, ఇందు తల్లిదండ్రులు రాజు, భానులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

శరవేగంగా జూబ్లీ రోడ్డు పనులు

విశాలాంధ్ర - పాతపట్నం: గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ నీ లమణి దుర్గ అమ్మవారి తాలూకా ఉత్సవాలు సందర్భముగా పంచాయతీ పరిధిలో ప్రజల మౌలిక సదుపాయాలు గూర్చి పంచాయతీ వారు వినూతనమైనటువంటి కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. ఆదివారం ఏడో తేదీ 5వ నెల 2023వ సంవత్సరం పాతపట్నం గ్రామంలో జూబ్లీ రోడ్డులో జోగుకొండ నుండి వచ్చినటువంటి వరద మెయిన్ కాలువ కల్వర్టుసుమారు 15 లక్షల రూపాయలు పంచాయతీ నిధులతో నిర్మిస్తూ ఇరువైపులా కల్వర్టు ర్యాంపులు సిసి రోడ్స్ వేస్తూ పాతపట్నం హెడ్ క్వార్టర్ లో సిహెచ్ సి హాస్పిటల్ ర్యాంపును కూడా సిసి రోడ్డుతో వేయడం జరుగుతుందని తెలియజేశారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణంలో ఘనంగా జరుగుతున్న అమ్మవారి సంబరాలతో ఆదివారం పట్టణం జన సందోహమైంది. శెలవుదినం కావడంతో పెద్ద సంఖ్యలో సందర్శకులు పట్టణానికి చేరుకున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ రథం వీధి వద్ద అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. అనంతరం పలువురు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాలకు హాజరైయ్యారు. ఉప్పల వీధి ఉత్సవ మండపం నుండి ఆదివారం అమ్మవారిని తీసుకువచ్చి రథం వీధిలో అమ్మవారి ఉంచగా, కాళిక నృత్యాలు పలు జానపద కళల ప్రధర్శన కోలాహలంగా సాగింది. పట్టణంలో సందర్శకుల తాకిడి అనువుగా ట్రాఫిక్ నియంత్రణ లేకపోయిందని వచ్చిన వారు చర్చించుకున్నారు. అమ్మవారిని రథం వీధిలో ఉంచగా రథం వీధి రోడ్డు మార్గం పూర్తిగా నిషేధితమైంది. ఆసుపత్రి రోడ్డులో వక్ఫ్ బోర్డు స్థలంలో ఏర్పాటు చేసిన అమ్యూజ్మెంట్‌కు సాయంత్రం ప్రజలు వెళ్తుండటంతో ఆ మార్గాన్ని పోలీస్ శాఖ నియంత్రించేసి వాహనాలు అనుమతించట్లేదు. ఆ రోడ్డులోనే చిరు వ్యాపారులు రోడ్డు మార్జిన్‌లో ఉండిపోతుండటంతో రాకపోకలకు ఇబ్బంది కల్గుతుందని, కనీసం ద్విచక్ర వాహనాలు కూడా అనుమతించకపోతే పండగ కోసం రైలు బస్సు ప్రయాణాలతో వచ్చి ఇళ్ళకు చేరుకునేదెలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గలు లేకపోవడంతో సాయంత్రం ఐదు గంటల తర్వాత ఇతర ఊర్ల నుంచి వచ్చి ఇళ్ళకు వెళ్ళడానికి కష్టతరంగా ఉంటుందని గమనించి చర్యలు తీసుకోవాలని, ఇష్టానుసారంగా పెద్ద వాహనాలు కార్లను పలుకుబడి కల్గిన వారి వాహన శ్రేణులను రద్దీ సమయాల్లో పట్టణంలోకి నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థినికి అభినందన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు పొందిన కొళిగాం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని శిఖ మహాపాత్రోను ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితర సిబ్బంది అభినందించారు. 546మార్కులు పొంది పాఠశాల కీర్తిని నిలిపిన విద్యార్థిని భవిష్యత్‌లో మరింత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

విద్యాశాఖ వికృత పోకడలు..!

- పరీక్షా ఫలితాలా... ఎన్నికల ఫలితాలా..?
- ప్రచార ఆర్భాటాలకు తెరలేపిన విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలవడం జిల్లాకే గర్వకారణం. ఇందుకు కారణమైన జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయ వర్గం అభినందనీయులు. అయితే మూల్యాంకన సమయంలో జిల్లా విద్యాశాఖ అధికారి మారడం ఒక సంచలనమన్న విషయం విధితమే. ఎన్నో ఆరోపణలు అభియోగాలు ఎదుర్కొంటూ వక్రమార్గంలో పూర్వపు డీఈఓ ను తప్పించి ఆ పోస్టు కైవసం చేసుకున్న శ్రీకాకుళం జిల్లా డీఈవో డాక్టర్ తిరుమల చైతన్య తనదైన శైలిలో ప్రచార ఆర్భాటానికి తెరలేపారు. అందులో భాగంగానే ఆదివారం ఆముదాలవలస లక్ష్మీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాల విజయోత్సవ ర్యాలీ సభను భారీగా ఏర్పాటు చేయాలని, పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లితండ్రులు, మున్సిపల్ ఉపాధ్యాయులను హాజరయ్యే విధంగా చూడాలని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు రామకృష్ణకు హుకుం జారీ చేసినట్లు తెలిసింది.

ఏడాదిన్నర డిప్యూటేషన్ తర్వాత మే ఒకటవ తారీఖున ప్రధానోపాధ్యాయ బాధ్యతలు తిరిగి చేపట్టిన రామకృష్ణ చేయగలిగిందేమీ లేక డీఈవో చెప్పినట్లే 300 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు మున్సిపల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరిని ఆదివారం ఉదయం ఏడున్నర గంటలకే హాజరు పరచడం జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి ఎలాంటి కంటింజెంట్ నిధులు లేకపోవడం హాజరు కాబోతున్న విద్యార్థులు తల్లితండ్రులు ఉపాధ్యాయ వర్గానికి కనీసం మంచినీళ్ల సౌకర్యం కూడా లేకపోవడం పలువురు విద్యార్థులు సొమ్మసిల్లిపోవడం అక్కడ వంతయ్యింది. అయితే ఈ కార్యక్రమం ఏర్పాట్లు అధికారికమా అనధికారిక మా ఎవరికీ తెలియదు ముందస్తు మెరుగైన ఫలితాలు సాధించిన పాఠశాలలను గుర్తించడం, ప్రభుత్వ విద్యారంగ బలో పేతానికి కృషి చేసే క్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు తల్లితండ్రులు తల్లితండ్రుల కమిటీ హాజరయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా కార్యచరణ రూపొందిం చుకొని చేయాల్సింది పోయి ప్రచార ఆర్భాటాలకు తెరలేపిన డీఈవో కార్యక్రమం నిర్వహణకు ఆర్థిక సహకారాన్ని విద్యార్థుల నుండే సమీకరించాలని ఆదేశించడం జరిగింది. అదే తడవుగా పాఠశాలలో వద్దాది గోపికృష్ణ అనే ఉపాధ్యాయుడు పదవ తరగతి విద్యార్థుల దగ్గర 500 చొప్పున సుమారు లక్ష రూపాయలు నిధులు సమకూర్చుకొని డి ఈ ఓ ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఎన్నికల నామి నేషన్లు లేదా ఎన్నికల ఫలితాలకు రాజకీయ పార్టీలు బాణాసంచాతో ఎలాంటి ఏర్పాట్లు చేస్తారో అలాంటి ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇది విద్యారంగ పరిరక్షణకు విద్యాశాఖ పనితీరుకు,సంస్కృతికి ఆక్షేపనియం కాదా అని పలువురు ఉపాధ్యాయులు వాపో తున్నారు. ఈ వరవడి డీఈవో చైతన్యకు కొత్తేమీ కాదని ఆయన ఎక్కడ ఉన్నా ఇలాంటి వింత వికృతపోకడలు అలవాటే అని పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు కూడా చెప్తున్నారు.

వాస్తవానికి 2022 - 23 విద్యా సంవత్సరం మొత్తం కాలం డీఈవోగా పగడాలమ్మే ఉన్నారని పగడాలమ్మ వృత్తి నిబద్ధత, మృదుస్వభావం, మితభాషి కావడం వల్లే జిల్లాలో ఉన్నత పాఠశాలల్లో ప్రశాంత వాతావరణంలో ఉపాధ్యాయులు పనిచేయగలిగారని అందుకే ఈరోజు ఇంత మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని, మూల్యాంకన సమయంలో విధుల్లో చేరిన చైతన్య ఫలితాలకు తానే విధాతనని చెప్పు కుంటూ విజయోత్సవ సభలు జరపడం హాస్యాస్పదంగా ఉందని అంటున్నారు. వాస్తవానికి 10వ తరగతి వందరోజుల కార్యక్రమం 60 రోజుల డైలీ ఆన్లైన్ పరీక్షల కార్యాచరణ పగడాలమ్మ నేతృత్వంలోనే జరిగింది. ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించడంలో ఆమెదే బాధ్యత... అటువంటిప్పుడు ఫలితాలకు బాధ్యులు ఆమె కదా..! ఏదో సామెత చెప్పినట్లు ఆ బిడ్డను ఈయన ఎత్తుకొని మురిసిపోవడం ఏమిటా అని జిల్లాలో మెజారిటీ ఉపాధ్యాయ వర్గం గుసగుసలాడుతున్నారు.

దామిట్ కదా అర్థం తిరిగింది....

పదో తరగతి ఫలితాలు ప్రకటించిన తర్వాత మొదటిసారిగా విజయోత్సవం వేడుకలు ఆముదాలవలస పట్టణంలో లక్ష్మీ నగర్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తూ స్థానిక నాయకత్వానికి గాని పేరెంట్స్ మేనేజ్మెంట్ కమిటీ గాని కనీస సమాచారం ఇవ్వకుండా కార్యక్రమానికి సిద్ధం కావడం ఒక దుస్సా హసమే అవుతుంది. కారణాలు ఏమైనా మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు హాజరైన విద్యార్థులకు తల్లితండ్రులకు కనీసం మంచినీరు కూడా సరఫరా చేయ కుండా కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్టు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ చే ప్రకటించి, తిరిగి సోమవారం ఉదయం 7:30 గంటలకు మహా ర్యాలీగా కార్యక్రమాన్ని ప్రారంభించాలని కార్యక్రమం పొడుగునా బాణాసంచా పేలుళ్లతో మార్మోగి పోవాలని చెప్పడం విస్మయం కలిగిస్తుంది. ఇది పాఠశాల విద్యా రంగానికి మంచి ఆరో గ్యకరమైన వాతావరణం కాదని విద్యారంగ సంస్కృతి ఇది కాదని అలాంటి ఆర్భాటాలు మానుకోవాలని, అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే దానికి డీఈవో ఎంఈఓ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యత వహించాల్సి ఉంటుందని తల్లితండ్రులు హితవు పలుకుతూ నిరాశగా నైరాస్యంగా ఈరోజు వారి ఇళ్లకు వెనుతిరిగారు.

పదిమందికి ఆదర్శం కావాలి

- జిల్లా విద్యాశాఖధికారి తిరుమలచైతన్య

విశాలాంధ్ర-మెళియాపుట్టి : ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని అనుగుణంగా ప్రణాళికా యుక్తంగా విద్య వ్యాసం కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి పది మందికి ఆదర్శం కావాలని జిల్లా విద్యా శాఖధికారి తిరుమల చైతన్య అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, టాపర్గా నిలిచిన కేజీబీవీ సారవకోట నందు చదువుతూ 600 మార్కులకు 590 మార్కులు సాధించిన విద్యార్థిని ఉర్లాన జాహ్నవిని అభినందించ దానికి జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, ఉప విద్యాశాఖ ఆధికారి పగడాలమ్మలు ఆదివారం మెళియాపుట్టి మండలం లోగల సానిపాలెంగ్రామం వెళ్లి విద్యార్థిని ఇంటికి వెళ్లి శాలువా కప్పి సన్మానం చేసి, అభినందించారు. అలాగే విద్యార్థిని జాహ్నవి బాగా చదువుకోవడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులతో పాటు వాళ్ళ నాన్నమ్మని వారు అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదివి మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థినిని ఆశీర్వదించారు. అలాగే మండల విద్యాశాఖాధికారి దేవేంద్రరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సానిపాలెం నందు మెళియాపుట్టి మండల పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అన్ని పాఠశాలల విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వి లవ్ రీడింగ్ (చదవడం మాకిష్టం) కార్యక్రమం గూర్చి పిల్లలతో ముచ్చటించారు. ఈ అభినందన సభ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి తిరుమల చైతన్య తోపాటు ఉవ జిల్లా విద్యాశాఖధికారి పగడాలమ్మ, హిరమండలం, మెళియాపుట్టి మండల విద్యాశాఖధికారులు రాంబాబు, ఎస్. దేవేంద్రరావు, జాడుపల్లి పాఠశాల హెచ్ఎం. పి. రామారావు, ఉపాధ్యాయులు అట్ల రవి, రామకృష్ణ, ఏ. సుదర్శనరావు, సర్పంచు రామచంద్రమఝి,ఎంఐఎస్ కోఆర్డినేటర్ వై. లింగరాజు, ఎం. రవీంద్ర, సీఆర్పీలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, మండల పరిధిలోగల అన్ని పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కిల్లంశెట్టి సాత్విక (చాపర), టీ. జోత్స్న (జాడుపల్లి), ఎన్. మానసచంద్ర (పెద్దలక్ష్మీపురం), ఎస్. దివ్య (బంద పల్లి), తోపాటుగా గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులున్నారు.

విద్యార్థుల కృషి అభినందనీయం

హెచ్.ఎం. జానకిరామయ్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : విద్యార్థులు కృషి అభినందనీయమని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య అన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఉపాధ్యాయులు కు స్వీట్లు తినిపించారు. ఈ పాఠశాల లో 10వ తరగతి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం కానురు.సాదనప్రియ 574, కింజరాపు.కావ్యశ్రీ 573, కొన్న.చాందినీ 562 మార్కులు సాధించారని అన్నారు. 500మార్కులు కి పైగా 9మంది, 400 మార్కులుకి పైగా 37మంది విద్యార్థులు సాధించారని అన్నారు. సంతబొమ్మాళి మండలములో మొదటి ప్రథమ, ద్వితీయ స్థానాలలో దండుగోపాలపురం విద్యార్థులు నిలవడము గర్వకారణంగా ఉందనీ,ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరములో కృషిచేసి మరింత మెరుగైన ఫలితాలు సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యమములో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్,లక్ష్మి, భవాని, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలరాజు ,మార్కండేయులు, కృష్ణవేణి, సి ఆర్ పి గిరి, రోజా, దయాసాగర్, శివ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడమ్మ ప్రత్యేక వారం : పాల్గొన్న ఎస్పీ జి.ఆర్ రాధిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : సాయుధ పోలీస్ క్వార్టర్స్ ఆవరణలోని మరిడమ్మ అమ్మవారి ప్రత్యేక వారం ఆదివారం ఘనంగా జరిగింది. ఆదివారం ఈ ప్రత్యేక వారాన్ని పోలీసు కుటుంబాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఉంటారు. సాయుధ దళంలో పనిచేసిన సిబ్బంది ఎక్కడ ఉన్నా, ఈ ప్రత్యేక వారంలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక హాజరై మరిడమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలతో పాటు ముర్రాట సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంత ఐక్యంగా ఇలాంటి సంబరాలు నిర్వహించడం శుభసూచకం అన్నారు. జిల్లా పోలీసు విభాగానికి, సిబ్బందికి అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెబి జెడి విఎస్ మణికంత, అదనపు ఎస్పీ టీపీ విటలేశ్వర్, ఏ ఆర్ డి ఎస్ పి డి ప్రసాదరావు, ఆర్ఐలు ప్రదీప్, ఉమామహేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, ఎస్ ఎం పురం, జరజాం తదితర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిషేధమున్నా నమిలేస్తున్నారు...

- గ్రామాల్లో విచ్చలవిడిగా గుట్కా విక్రయాలు
- ప్రభుత్వం నిషేధం విధించినా ఆగని అమ్మకాలు
- చోద్యం చేస్తున్న అధికారులు

విశాలాంధ్ర- కోటబొమ్మాళి: గుట్కాలు, పాన్ పరాగ్, ఖైనిలపై ప్రభుత్వం నిషేధం విధించగా గ్రామీణ ప్రాంతాలలో పొగాకు ఉత్పత్తులు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మూడు గుట్కాలు ఆరు ఖైనిలుగా విచ్చలవిడిగా వ్యాపారం జరుగుతూనే ఉంది. గ్రామాలలో బడ్డీ షాపులు, కూల్ డ్రింక్ షాపులు, కిరాణా షాపులు, హెూటల్లు, టీ స్టాల్స్, కిళ్ళీ షాపుల్లో గుట్కా ఖైనిలు అమ్మకాలు పెద్దగా సాగుతున్నాయి. పోలీసులు దాడులు, ఇతర అధికారుల తనిఖీలు లేకపోవడంతో గుట్కా ఖైనీల వ్యాపారులది ఇష్టరాజ్యమైంది. 2006 ఆహార భద్రత చట్టం కింద ప్రభుత్వం నిషేధం విధిస్తూ జీవోను జారీ చేశారు. వీటి అమ్మకాలను నిషేధించిన వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా ఇతర జిల్లాల నుంచి దిగుమతి చేసుకొని అమ్మకాలు చేస్తూ ప్రజల ఆరోగ్యానికి తోటలు పొడుస్తున్నారు. కానీ గుట్కా పాన్పరాగలను విక్రయించి వ్యాపారులు లక్షల రూపాయలు దండుకుంటున్నారు. కోటబొమ్మాళి, కొత్తపేట, కొత్తపల్లి నిమ్మాడ తదితర గ్రామాల్లో లక్షల రూపాయలు వెచ్చించే గుట్కా పాన్ పరాగ్ వంటి నిషేధిత ఉత్పత్తులను అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. వీటి అమ్మకాలు జోరుగా సాగించి ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. ఖైని గుట్కా ప్రాన్పరాగ్ లను విక్రయించి వ్యాపారులు లక్షల గడిస్తున్నారు. టెక్కలి నియోజక వర్గంలో గుట్కాల వ్యాపారం దొంగ చాటుగా జరుగుతుంది. హెూల్సేల్ దుకాణాల వద్ద చిన్న దుకాణదారుల వద్ద కొనుగోలు చేస్తూ విక్రయిస్తున్నారు. గుట్కా వ్యాపారులుగా పేరుగాంచిన వ్యాపారాలు పాతపట్నం, బరంపురం, ఒడిస్సా నుంచి ప్యాకెట్లు కొనుగోలు చేసి ప్రజలకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం వీటి అమ్మకాలు జోరుగా సాగుతుంది.

సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో దుకాణాలలో చాటుమాటుగా కొన్నిచోట్ల బహిరంగంగానే వీటి అమ్మకాలు చేస్తున్నారు. వీటికి బానిసలైన యువకులు కొనుగోలు చేసి అనారోగ్యం పాలో అవుతున్నారు. ప్రజల అలవాటును ఆసరాగా చేసుకున్న వ్యాపారులు ప్యాకెట్లను అధిక ధరలకు విక్రయిస్తూ దోచేస్తున్నారు.

కోటబొమ్మాళి మండలంలో వ్యాపారులకు పాత భవనాలు గుట్కాలు పాన్ పరాగ్, ఖైనిలకు డంపింగ్ కేంద్రాలుగా మారాయి. పెద్ద వ్యాపారులు ఆయా గ్రామాల్లో నమ్మకంగా ఉన్న వారి ఇళ్లల్లో ఖైనిలు డంపింగ్ చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లోనే గ్రామాల్లోని గృహాలే గోడంలగా మలుచుకున్నారు. గతంలో అనేక పర్యాయాలు దాడులు చేసిన అధికారులు ఈమధ్య కాలంలో దాడులు మరవడంతో యదేచ్ఛగానే రవాణా చేస్తున్నారు. నిత్యవసర సరుకుల మాటుగా, కాలేజీ బ్యాగుల్లో ద్విచక్ర వాహనాల పై ఇలా రవాణాలకు మార్గాలు ఎంచుకుంటున్నారు. ఈ నిషేధిత పదార్థాలను విక్రయిస్తున్న వ్యాపారుల పై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మణిపూర్ విద్యార్థుల వివరాలు అందించాలి : డిఆర్ఓ ఎం.రాజేశ్వరి

విశాలాంధ్ర -శ్రీకాకుళం: మణిపూర్ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు శాంతిభద్రతలకు విఘాతం కలిగే విద్యార్థుల వివరాలను కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి తెలిపారు. విద్యార్థుల వివరాలను ప్రభుత్వానికి సమర్పించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన జారీచేశారు. మణిపూర్ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న కొందరు తెలుగు విద్యార్థుల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్న దృష్ట్యా జిల్లాకు చెందిన విద్యార్థుల కుటుంబ సభ్యులు వివరాలు అందజేయాలని కోరారు. వివరాలు అందజేసే కుటుంబ సభ్యులు విద్యార్థి పేరు, తల్లి తండ్రుల పేర్లు, ఫోన్ నంబర్, కుటుంబం యొక్క పూర్తి చిరునామా, విద్యను అభ్యసిస్తున్న నగరం తదితర వివరాలను సమర్పించాలని అన్నారు. ఈ విషయాన్ని తహాశీల్దార్లు గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి వివరాలను సమర్పించాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

హంసలో శ్రీకాసి విద్వేశ్వరాలయం ప్రతిష్ట

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం హంస గ్రామంలో సెకాశి విశ్వేశ్వరాలయ ప్రతిష్ట ఆదివారం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం పది లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఈ ఆలయ నిర్మాణం కోసం మంజూరు చేసింది. మూడురోజుల పాటు సంప్రదయ సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ కమిటీ భక్తుల కోసం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యుడు హంస మాజి సర్పంచ్ కోమరాపు వెంకటరావు తెలిపారు. శ్రీవిశాలక్షి సమేత కాశీ విశ్వేస్వరాలయం ఈ ప్రాంతంలో ఎక్కడా లేదు సరిహద్దులోనున్న ఒడిశా గంజాం జిల్లా భక్తులు కూడా ఈ ఆలయాన్ని దర్శించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరాడు.

విప్లవజ్యోతి అల్లూరి : రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కుర్మారావు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక భూమిక పోషించి, ఆంగ్లేయులను గడగడలాడించిన అల్లూరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు బైరి కూర్మారావు అన్నారు. విప్లవజ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సభ మెళియాపుట్టి మండలం, సవర ముకుందపురం గ్రామంలో సవర భాస్కరరావు అధ్యక్షతన ఆదివారం నాడు జరిగింది. ఈ సమావేశంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కూర్మారావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజనికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమంలో దేశ స్వాతంత్రం కోరకు అల్లూరి సీతారామరాజు నాయకత్వన గొప్ప శాయుధ పోరాటంనడిచిందన్నారు. ఆనాడు దేశ విముక్తి కాంక్షించి ఎందరో విప్లవవీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. నేడు అధికారంలోనున్న ప్రభుత్వలు 2022 అటవీ నియమాల పేరుతో ఆదివాసీలను ఆడవుల నుండి గెంటివేతకు పాల్పడుతున్నా రంటునే, అడవుల్లో ఉన్న సహజ వనరులు, ఖనిజాల దోపిడీల కోసం ఆదివాసీలును ఆటంకంగా భావించి అక్కడ ఆదివాసీలపై తప్పుడు కేసులు బనాయించి శత్రుదేశాల పైన యుద్ధం చేసినట్లుగా ఆదివాసీలపై పాలకులు దాడులు చేస్తున్నా రన్నారు. అల్లూరి స్ఫూర్తితో 2022 అటవీ నియమాలు రద్దు చేయాలని, అడవుల్లో ఆదివాసులకు జీవించే హక్కు కల్పించి పోరాడాలని పిలుపునిచ్చారు. ఆయనతో పాటుగా భాస్కరరావు, గిరుజనులు, యువకులు తదితరులున్నారు.

క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం పొడుగుపాడు గ్రామానికి చెందిన బబ్బురు ఎర్రయ్య నోటి క్యాన్సర్‌తో భాదపడుతున్నాడని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని కొంతమంది పెద్దలు హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ (కొత్తపేట) సభ్యులకు తెలియచేయడంతో వారు ఆదివారం రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బబ్బురు ఎర్రయ్య స్వగృహనికి వెళ్లి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే మండలంలోని పెద్దలు, గ్రామంలో పెద్దలు, యువకులు తమ వంతు సహాయంగా ముందుకు వచ్చి ఆర్థికంగా ఎర్రయ్యని ఆదుకోవాలని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కంబాల అప్పలరాజు, చిన్నారావు, కుటికుప్పల ముకుందరావు, రామకృష్ణ, సిమ్మన్న, రాజు, సంతోష్, ఢిల్లీ పాల్గొన్నారు.

అతి పెద్ద పబ్లిక్ సర్వేగా జగనన్నే మా భవిష్యత్తు...

విశాలాంధ్ర-హిరమండలం: రాష్ట్రంలో అతి పెద్ద పబ్లిక్ సర్వే గా జగనన్నేమా భవిష్యత్ కార్యక్రమం మెగా పీపుల్స్ సర్వే గా నిలిచిందని మండలవై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు మీసాల వెంకట్ రామకృష్ణ, జగనన్న మండల సచివాలయ కన్వీనర్ అంద వరం వెంకట్ సురేష్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన హిరమండలంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వర్గ రాజకీయలకు అతీతంగా వైస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ను అందజేస్తుందని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజల సంక్షేమనికి సీఎం జగనన్న ఎల్లప్పుడూ కట్టు బడి ఉన్నారని, జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వే ఫలితాల్లో కోటి 45 లక్షలు కుటుంబాలు పాల్గొన్నాయని అన్నారు. క్షేత్ర స్థాయి లో వైస్సార్సీపీ క్యాడర్ నిబద్దత, పట్టుదలతో పని చేస్తుందని, ఈసర్వే పారదర్శకంగా నిర్వహిస్తుందని ఏ రాజకీయ పార్టీ చేపట్టలేని అతి పెద్ద పబ్లిక్ సర్వేనని కొనియాడారు. సచివాలయలా కన్వీనర్ లు బూర శ్రీనివాస్ రావు, మీసాల శంకర్ రావు, పుల్లా రమణ, ఎం వెంకట్ రమణ, గొర్లె సురేష్, వై ప్రసాద్, టి తవుడు, జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

నైజీరియాలో చిక్కుకున్న శ్రీకాకుళం వాసులను తక్షణమే ఆదుకోవాలి

- కేంద్రానికి ఎంపీ రామ్మోహన్నాయుడు లేఖ
- బాధితులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి భరోసా

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నైజీరియాలో చిక్కుకున్న ఆంధ్రులను తక్షణమే ఆదుకోవాలని శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పని కోసం విదేశాలలు వెళ్లి మోసం పోవడం ఎక్కువగా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నైజీరియాలో శ్రీకాకుళానికి చెందిన వారు 23 మంది వున్నారని, వారు పని చేసే కంపెనీ తొమ్మిది నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంతో కనీసం తినడానికి కూడా లేక అవస్థలు పడుతున్నారని,ఇదే విషయాన్ని వీడియోలో వారు వెల్లబుచ్చుకున్నారని అన్నారు. ఆ వీడియోను సోషల్ మీడియాలో చూసి తక్షణమే స్పందించి కేంద్ర మంత్రిత్వశాఖను అప్రమత్తం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు.బాధితులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి భరోసా కల్పించానని తెలిపారు. తమ స్వదేశాలకు కూడా పంపడానికి వెళ్లనివ్వకపోవడం వారి కుటుంబ సభ్యులను సైతం కలవరపెడుతుందని అన్నారు. నైజీరియా ప్రభుత్వంతో సంప్రదించి వారి తక్షణమే సాయం అందేలా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆంధ్రులు, నా శ్రీకాకుళం ప్రజలు ఇబ్బందులలో వుంటే ఎలాంటి పరిస్థితులలోనైనా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బాధితులను న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని ఆయన అన్నారు.బాధితులను వారి స్వదేశాలకు తరలించేలా చర్యలువతీసుకోవాలని రామ్మోహన్నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

శాశ్వత తాగునీటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నాం

మేజరు పంచాయతీ సర్పంచ్ సంజీవరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మేజరు పంచాయతీ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని సర్పంచ్ కాళ్ళ సంజీవరావు అన్నారు. ఆయన ఆదివారం పంచాయతీ కార్యదర్శి కె. క్రిష్ణారావుతో కలిసి కోటబొమ్మాళి మార్కెట్ యార్డు వద్ద మంచినీటి బోరు మరమ్మత్తు పనులు, అలాగే మెయిన్‌రోడ్డులో ఇండియన్ బ్యాంక్ వద్ద తరచు లీకవుతున్న పైపులైను పనులను మరమ్మత్తులు చేపట్టారు. మేజరు పంచాయతీ పరిధిలో చాలా ఏళ్ల కిందట వేసిన మంచినీటి పైపులు వల్ల తరచు మరమ్మత్తులు గురవుతుండటంవల్ల మంచినీటికోసం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని గుర్తించి పాడైన స్థానంలో కొత్త పైపులు వేసి మంచినీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేపడుతున్నామని ఆయన తెలిపారు.

పేద విద్యార్థికి రోటరీ చేయూత

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎందరో పేదలకు చేయూతని అందించే రోటరీ క్లబ్, అందులో భాగంగానే బంగా ధనుంజయరావుకు ఆముదాలవలస రోటరీ క్లబ్ బృందం దత్తత తీసుకుని పి జి డి సి ఏ చదువుకు పూర్తి ఆర్థిక సహాయాన్ని అందిం చారు. జిల్లాలోని గార మండలం రెడ్డి పేటకు చెందిన ధనుంజయరావుకు శ్రీకాకుళం రెయి న్బో ఇనిస్టిట్యూట్లో చదువుకు చేయూత నందించినట్లు అధ్యక్ష కార్యదర్శులు పాత్రుని పాపారావు, తేజ లక్ష్మి లు తెలిపారు. సేవా రంగంలో అత్యుత్తమమైన సంస్థగా రోటరీ క్లబ్ ఉంది. ఆముదాలవలస విభాగం కూడా సహాయక చర్యలు చేస్తున్నారు. ప్రెసిడెంట్ గవర్నర్ జెకె వెంకటేశ్వరరావు, పాత్రుని హర్షవర్ధన్, కటకం హరిప్రసాద్, ఆ సేవ కార్యక్రమాల్లో పాల్గొని తదితరులు అభి నందించిన వారిలో ఉన్నారు.